క్లుప్తంగా

ఖిలాను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి

దేవరకొండ : ఎంతో ప్రాముఖ్యత కలిగిన దేవరకొండ ఖిలాను ప్రభుత్వం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్వీటీ అన్నారు. శనివారం దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్వీటీ మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు పర్యాటక ప్రాంతాలు, చారిత్రక ప్రదేశాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేవరకొండ నియోజకవర్గంలోని ఖిలా, డిండి, దేవరచర్ల, వైజాగ్ కాలనీ వంటి పర్యాటక ప్రాంతాలను అభివృద్ధిలోకి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పిజే శ్యాంసన్, చైతన్య, గోపి, పృథ్వీ, పవన్, చంద్ర శేఖర్, లక్ష్మణ్, తదితరులున్నారు.

యూరియా కోసం తప్పని తిప్పలు

నిడమనూరు : యూరియాకోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారు. నిడమనూరు సహకార సంఘానికి శనివారం 20 టన్నుల యూరియా రాగా, రెండు రోజుల క్రితం కూపన్లు ఇచ్చిన రైతులకు యూరియా పంపిణీ చేశారు. సోమవారం వచ్చే యూరియా కూపన్ల కోసం కూడా రైతులు బారులుదీరారు. రైతులు కూపన్లకోసం, నగదు చెల్లింపులకోసం వేర్వేరుగా పెద్ద సంఖ్యలో బారులుదీరారు. బహిరంగ మార్కెట్‌లో యూరియా లేకపోవడంతో, సహకార సంఘానికి రెండు రోజులకోసారి యూరియా వస్తుండటంతో రైతులకు ఇబ్బందులు తప్పడంలేదు.

రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపిక

త్రిపురారం : మండల కేంద్రంలోని ఆల్ఫా పాఠశాలకు చెందిన ఎండీ సమీర్ నల్లగొండ పట్టణంలో నిర్వహించిన అండర్-14, అండర్-17 తైక్వాండో పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడు. ఈ టోర్నమెంట్‌లో 150 మంది పాల్గొనగా 48 మంది క్రీడాకారులు బంగారు పథకాలు సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎండీ సమీర్ బంగారు పథకం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడంతో పాఠశాల ప్రిన్సిపాల్ సలీం అభినందించారు.


హుండీ పగులగొట్టి నగదు చోరీ

పెద్దవూర: పెద్దవూర మండలం తెప్పలమడుగు గ్రామంలోని భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి హుండీ పగులగొట్టి సుమారు రూ.10వేల నగదు అపహరించారు. శనివారం ఉదయం దేవాలయాన్ని శుభ్రం చేయడానికి వెళ్లిన గ్రామానికి చెందిన జానపాటి వెంకన్న చోరీ జరిగినట్లు గుర్తించి గ్రామస్తులకు, ఆలయ చైర్మన్ యాదాల గంగరాజుకు సమాచారం ఇచ్చాడు. ఈ ఘటనపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ వై. ప్రసాద్ తెలిపారు.

కోర్టు ఆవరణలో బతుకమ్మ వేడుకలు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ 5వ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.వేణు, సీనియర్ సివిల్ జడ్జి సుజయ్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి.పవన్‌కుమార్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి అరుణ్ తేజ్ మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని అన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేతి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు సుండి శ్రీనివాస్, కోశాధికారి జి.సాయికుమార్ యాదవ్, సహాయ కార్యదర్శి పద్మయ్య, కోర్టు సిబ్బంది సుజాత, శంకరమ్మ, వరలక్ష్మి, షర్మిల, ప్రియాంక, వినోద, జానకి, న్యాయవాదులు ఎల్లయ్య, రాము, భాస్కర్, కిరణ్, కుమార్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పరిశోధన గ్రంథం ఆవిష్కరణ



పరిశోధన గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న ప్రొఫెసర్ పురుషోత్తం, తదితరులు

మిర్యాలగూడ అర్బన్ : కేఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'గ్రోత్ పొటెన్షియాలిటీస్ ఇన్ తెలంగాణ ప్రాస్పెక్ట్స్ అండ్ ఛాలెంజెస్' అనే పరిశోధన గ్రంథాన్ని శనివారం హైదరాబాద్‌లోని హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ఎకానామిక్స్ విభాగం ప్రొఫెసర్ గుమ్మడి నరేశ్ మాట్లాడుతూ గత మార్చి 17, 18 తేదీల్లో కళాశాలలో నిర్వహించిన జాతీయ సెమినార్‌లో భాగంగా దేశ వ్యాప్తంగా 110 పరిశోధనా పత్రాలు వచ్చాయని, వాటిలో 40 పరిశోధన వ్యాసాలను ఎడిటోరియల్, అడ్వైజరీ కమిటీ అమోదించిందని తెలిపారు. ఈ పరిశోధన ఆర్టికల్స్‌తో ఒక రీసెర్చ్ పుస్తకాన్ని ప్రచురించామని తెలిపారు. ఈ పుస్తకానికి ఎడిటర్స్‌గా ప్రొఫెసర్ ఇంద్రకాంత్‌తో పాటు తానూ పని చేశానని తెలిపారు. కేఎస్ఎం ప్రభుత్వ కళాశాల ద్వార పరిశోధనా గ్రంథాన్ని ఆవిష్కరించడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హై ఎడ్యుకేషన్ కౌన్సిల్ సెక్రెటరీ ప్రొఫెసర్ శ్రీరామ్, వెంకటేష్ పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళి

తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని మిర్యాలగూడ, దేవరకొండ, నాగార్జునసాగర్ నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలల్లో ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలుచోట్ల కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

– సాక్షి, నెట్‌వర్క్



హాలియా : బాపూజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీ రఘువీర్‌రెడ్డి, తదితర నాయకులు



మిర్యాలగూడ టౌన్ : బాపూజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు



దేవరకొండ : లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న శ్రీనివాస్



మిర్యాలగూడ టౌన్ : బీజేపీ ఆధ్వర్యంలో..

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

• ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : రాష్ట్రంలోని పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని ఎస్వీ గార్డెన్స్‌లో నియోజకవర్గ వ్యాప్తంగా 400 మంది లబ్ధిదారులకు రూ.4.64 కోట్ల విలువగల కల్యాణలక్ష్మి చెక్కులను, 250 మంది లబ్ధిదారులకు రూ.90.50 లక్షల విలువగల షాదీముబారక్ చెక్కులను సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌తో కలిసి ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పేదలకు సన్న బియ్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమా వంటి సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. నియోజకవర్గంలో పేదల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తున్నానన్నారు. తన కుమారుడు, కోడలి రిసెప్షన్‌ను రద్దు చేసుకొని, రూ.2 కోట్ల నగదును రైతుల సంక్షేమానికి అందించినట్లు తెలిపారు. శ్రీశ్రీనివాస కల్యాణమస్తు పెళ్లి కానుకను విజయదశమి నుంచి పునః ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మున్సిపాలిటీ మెప్మా ఆధ్వర్యంలో బ్యాంక్ లింకేజీ కింద 19 మహిళా సంఘాలకు రూ.3.64కోట్ల విలువగల చెక్కులను ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రాజశేఖర్‌రాజు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తహసీల్దార్లు, సీడీపీఓలు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

ఉద్యమ స్ఫూర్తి ప్రదాత కొండా లక్ష్మణ్

తెలంగాణ తొలి, మలి దశలో ఉద్యమం చేసిన ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని, ఆయన ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం లక్ష్మణ్‌బాపూజీ 110వ జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్సీ కేతావత్‌శంకర్‌నాయక్, సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ కోసం మంత్రి పదవిని వదిలి జలవిహార్‌లో ఉన్న తన కార్యాలయాన్ని ఉద్యమం కోసం ఉపయోగించిన మహనీయుడు లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. యావత్తు తెలంగాణ సమాజం ఆయన సేవలను గుర్తుంచుకుంటుందన్నారు.



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్

మహిళలు ఓపెన్ టెన్త్, ఇంటర్ పూర్తిచేయాలి

మిర్యాలగూడ టౌన్ : పొదుపు సంఘాల్లో ఉన్న మహిళలందరూ ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియట్ పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ అన్నారు. శనివారం మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయంలో మహిళా సంఘాలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేటు, ప్రభుత్వ సెక్టార్లలో పనిచేస్తున్న వాళ్లకు ప్రమోషన్ల కోసం ఓపెన్ స్కూల్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మిర్యాలగూడలో 500 మంది సంఘాల మహిళలను ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో చేర్పించాలని లక్ష్యం పెట్టుకున్నట్లు తెలిపారు. ఓపెన్ టెన్త్‌కు రూ.1150, ఇంటర్మీడియట్‌కు రూ.1500 వరకు ఫీజు ఉంటుందని తెలిపారు. ఈనెల 30వ తేదీలోగా అర్హత ఉన్న ప్రతిఒక్కరూ ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో చేరేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. సమావేశంలో ఎంఈఓ బాలునాయక్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ ధర్మానాయక్, ప్రధానోపాధ్యాయుడు రాజు, మున్సిపల్ మేనేజర్ జ్ఞానేశ్వరి, డీఈఈ బి.వెంకన్న, ఏఈ నవీన్, సీనియర్ అసిస్టెంట్ శంకర్, టీఎంసీ పాతెపాక బక్కయ్య, సీఓ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ శ్రీనివాస్

ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో ప్రవేశాలు పొందండి

నాగార్జునసాగర్ : ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో ప్రవేశాలు పొంది, మున్సిపాలిటీ సిబ్బంది విద్యార్హతలు పెంచుకోవాలని పెద్దవూర ఎంఈఓ తరి రాములు తెలిపారు. శనివారం తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నందికొండ మున్సిపాలిటీ కార్యాలయంలో వార్డు ఆఫీసర్లు, సిబ్బందితో సమావేశమై మాట్లాడారు. ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్ల ప్రక్రియ గురించి వివరించారు. వచ్చే సోమవారం నాటికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని, సంబంధిత తరగతుల పాఠ్యపుస్తకాలు తీసుకోవాలని సూచించారు. అధిక సంఖ్యలో అడ్మిషన్లు ఉంటే కార్యాలయాలకు సెలవులు ఉన్న సమయంలో తరగతులు కూడా నడిపేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

పోలీసుల అదుపులో నిందితులు

మిర్యాలగూడ: శివలింగాన్ని చోరీ చేసిన నిందితులను వాడపల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శనివారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మిర్యాలగూడ మండలంలోని బొత్తలపాలెం సమీపంలో నందిబోడు వద్ద కొలువైన పురాతన శివలింగాన్ని 2023 ఫిబ్రవరి 23న గుర్తుతెలియని వ్యక్తులు పెకిలించి ఎత్తుకెళ్లారు. స్థానికుల ఫిర్యాదు అప్పట్లో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా కొద్దిరోజుల క్రితం హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్‌లో ఓ కేసులో ఇద్దరు వ్యక్తులు పట్టుబడగా.. వారిని విచారించడంతో నందిబోడు వద్ద శివలింగం చోరీ చేసినట్లు ఒప్పుకున్నారు. శివలింగాన్ని విక్రయానికి పెట్టగా.. సరైన బేరం కుదరకపోవడంతో తమ వద్దనే ఉంచుకున్నట్లు వారు చెప్పడంతో పోలీసులు దానిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను వాడపల్లి పోలీసులకు అప్పగించారు. అయితే శివలింగం చోరీకి పాల్పడింది నలుగురు కాగా.. ఒకరు పరారీలో ఉన్నారని, వీరికి సహరించిన కల్లెపల్లికి చెందిన హోంగార్డును కూడా అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

యువత మెరుగైన ఉపాధి అవకాశాలు పొందాలి



ఏటీసీ సెంటర్‌ను ప్రారంభిస్తున్న రఘువీర్‌రెడ్డి

హాలియా : యువత పెరిగిన ఆధునిక టెక్నాలజీని అందిపుచ్చుకొని మెరుగైన ఉపాధి అవకాశాలు పొందాలని నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి అన్నారు. హాలియాలోని ఐటీఐ కళాశాలలో ఏర్పాటు చేసిన అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ)ను ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘువీర్‌రెడ్డి మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ఐటీఐలు ఇప్పుడు టెక్నాలజీ హబ్‌లుగా మారుతున్నాయని అన్నారు. యువతకు నైపుణ్యాలను అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఐటీఐలను ఏటీసీ సెంటర్లుగా మార్చిందని తెలిపారు. నల్లగొండ పార్లమెంట్ పరిధిలో నాలుగు సెంటర్లను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. పెరిగిన ఆధునిక టెక్నాలజీని అందిపుచ్చుకొని ఉపాధి అవకాశాలను మెరుగుపర్చుకోవాలని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, సీనియర్ నాయకులు కాకునూరి నారాయణ గౌడ్, పట్టణ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షుడు గౌనీ రాజా రమేష్ యాదవ్, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, కమిషనర్ రామదుర్గారెడ్డి, తహసీల్దార్ రఘు, ప్రిన్సిపాల్ మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

నేత్రాలు దానం

మిర్యాలగూడ అర్బన్ : మిర్యాలగూడ పట్టణంలోని రవీంద్రనగర్‌కు చెందిన జయిని శ్యామ్‌కుమార్ గుండెపోటుతో మృతి చెందారు. మృతుడి కుటుంబ సభ్యుల అంగీకారంతో శ్యామ్‌కుమార్ నేత్రాలను డైమాండ్ నేత్రనిధి ఐ టెక్నీషియన్ సేకరించి వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ అగర్వాల్ హాస్పిటల్‌కు పంపించారు. అనంతరం కుటుంబ సభ్యులను అభినందించి ప్రసంసాపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గాన్ డొనేషన్ చైర్మన్ మిట్టపల్లి విజయభాస్కర్‌రావు, నేత్రనిధి టెక్నిషియన్ బచ్చలకూరి రమేష్ పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన

డిండి : మండల పరిధిలోని ఎర్రారం గ్రామంలో శనివారం అంగన్‌వాడీ ఆధ్వర్యంలో సంబంధితాధికారులు పోషక విలువలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రమణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం బతుకమ్మ సంబురాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠ రథం ప్రారంభం

త్రిపురారం : మరణించిన వ్యక్తిని ప్రశాంతంగా శ్మశాన వాటికకు చేర్చడానికి త్రిపురారం గ్రామస్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా వైకుంఠ రథాన్ని ప్రారంభించినట్లు మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం త్రిపురారం గ్రామస్తుల అవసరం నిమిత్తం వైకుంఠ రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ కోదండ రామచంద్ర స్వామి ఆలయ పూజారి జీడికంటి నరేంద్ర రాజు వాహన పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

సద్దుల బతుకమ్మకు ఏర్పాట్లు చేయాలి

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీలోని రమాసహిత సత్యనారాయణస్వామి ఆలయంలో సద్దుల బతుకమ్మ ఆడేందుకు ఏర్పాట్లు చేయాలని స్థానికులు శనివారం మున్సిపల్ కమిషనర్ చింతవేణుకు వినతిపత్రం అందజేశారు. బతుకమ్మ ఆడే చోట ఏర్పాట్లు చేయడంతో పాటు బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు డౌన్ పార్కు వద్ద లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమేశ్‌జీ, చంద్రమౌళి, జానకిరెడ్డి పాల్గొన్నారు.

సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

దేవరకొండ : తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. దసరా ఉత్సవాల్లో భాగంగా శనివారం దేవరకొండ పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్లు,మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ ఆటలాడుతూ పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ సుదర్శన్, ఆలంపల్లి నర్సింహ, సిరాజ్‌ఖాన్, శ్రీశైలంయాదవ్, గాజుల మురళి, పాపానాయక్, పొన్నెబోయిన సైదులు, కొర్ర రాంసింగ్, అంగన్‌వాడీ టీచర్లు, మహిళలు, ఉన్నారు.



మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న స్థానికులు

ఉపాధి, ఉద్యోగ కల్పనకు ఏటీసీ సెంటర్లు

డిండి : రాష్ట్రంలోని యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాల ద్వారా జీవనోపాధి పొందే విధంగా దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డి 65 ఏటీసీ సెంటర్లను ఏర్పాటు చేశారని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. శనివారం డిండి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐ ఆవరణలో ఉపాధి, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో టాటా వారి సౌజన్యంతో రూ. 44.11కోట్లు ఖర్చు చేసి నిర్మించిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్(ఏటీసీ)ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అత్యాధునిక సదుపాయాలతో ప్రారంభించిన ఏటీసీని సద్వినియోగం చేసుకోవాలని, శిక్షణ పొందే విద్యార్థులకు స్థానికంగా హాస్టల్ వసతి సౌకర్యం కల్పించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. కొండమల్లేపల్లి కేంద్రంలో అతి త్వరలో ఆర్టీఏ కార్యాలయం ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన దుర్గామాత వద్ద ప్రత్యేక పూజలు చేసి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్‌గౌడ్, ప్రిన్సిపాల్ రాధాకృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేశ్వర రావు, మండల యూత్ అధ్యక్షుడు గడ్డమీది సాయి, రాంకిరణ్, లక్ష్మీ తిర్పతి, వెంకటేష్, శ్రీనివాస్‌గౌడ్, ఖలీం, లక్ష్మణ్, సలయ్య, లక్పతినాయక్, భీముడు నాయక్, రేఖ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.



డిండిలో ఏటీసీ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

కొనసాగుతున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

హాలియా : హాలియా పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి అమ్మవారిని ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కాకునూరి నారాయణ గౌడ్, వెంపటి శ్రీనివాస్, కుందూరు రాజేందర్‌రెడ్డి, దుర్గాదేవి ఉత్సవ కమిటీ చైర్మన్ చవ్వాకుల రాజు, వడ్డె సతీష్‌రెడ్డి, గడ్డం సోము, రావులపాటి ఎల్లయ్య, సైదులు, బాలకృష్ణ, నవీన్, క్రాంతిచారిపాల్గొన్నారు.

దేవరకొండ : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా అమ్మవారి దేవాలయాలు, మండపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఐదో రోజు శనివారం అమ్మవారు భక్తులకు శ్రీ లలిత త్రిపుర సుందరీదేవి, శాకంబరీదేవి, వన దుర్గాదేవి అవతారాల్లో దర్శనమిచ్చింది.

కొండమల్లేపల్లి : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని సాగర్ రోడ్డు, దోనియాల రోడ్డులో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద అమ్మవారు శనివారం భక్తులకు లలిత త్రిపుర సుందరి దేవీగా దర్శనమిచ్చింది. ఈ కార్యక్రమంలో అరవింద్, భక్తులు పాల్గొన్నారు.



దుర్గామాతను పూజిస్తున్న ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, తదితరులు

తిరుమలగిరి(నాగార్జునసాగర్): దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజు అమ్మవారు భక్తులకు లలితా త్రిపుర సుందరీ దేవిగా దర్శనం ఇచ్చింది. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకులు చిలకమర్రి మురళీధర చార్యులు, హరిప్రియ దంపతులు, గంటోజు బ్రహ్మాచారి, జానకమ్మ దంపతులు, వెన్నపూసల శ్రీనివాసరెడ్డి, శాగం పద్మావతి పాల్గొన్నారు.

ఎంపీటీసీ, సర్పంచ్ రిజర్వేషన్లు ఖరారు

మిర్యాలగూడ : స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లను ఖరారు చేస్తూ శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు ఖరారు చేసింది. దామరచర్ల మండలంలో మొత్తం 35గ్రామపంచాయతీలకు సర్పంచ్‌ల స్థానాలకు రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి. బాలాజీనగర్‌తండా (బీసీ మహిళ), బాండావత్‌తండా (బీసీ జనరల్), బొత్తలపాలెం(బీసీ జనరల్), దామరచర్ల (బీసీ మహిళ), దిలావర్‌పూర్ (బీసీ జనరల్), గోన్యాతండా (బీసీ మహిళ), జైత్రాంతండా (బీసీ జనరల్), కొండ్రపోల్ (బీసీ మహిళ), మాన్‌తండా (బీసీ జనరల్), నూనావత్‌తండా (బీసీ జనరల్), తూర్పుతండా (బీసీ మహిళ), రాజగట్టు (ఎస్సీ జనరల్), తాళ్లవీరప్పగూడెం (ఎస్సీ మహిళ), తెట్టెకుంట (ఎస్సీ జనరల్), వాడపల్లి (ఎస్సీ మహిళ), బెట్టె తండా (ఎస్టీ జనరల్), బొల్లిగుట్టతండా (ఎస్టీ జనరల్), గణేష్‌పహాడ్ (ఎస్టీ జనరల్), కల్లెపల్లి (ఎస్టీ మహిళ), కేశవాపురం (ఎస్టీ జనరల్), కేజేఆర్ కాలనీ, (ఎస్టీ జనరల్), లావూరి బిక్యాతండా (ఎస్టీ జనరల్), మంగల్‌దుబ్బతండా, (ఎస్టీ జనరల్), నర్సాపురం (ఎస్టీ మహిళ), పుట్టలగడ్డతండా (ఎస్టీ మహిళ), రాళ్లవాగుతండా (ఎస్టీ మహిళ), శాంతినగర్ (ఎస్టీ జనరల్), తిమ్మాపురం (ఎస్టీ జనరల్), వీర్లపాలెం (ఎస్టీ మహిళ), వాచ్యాతండా (ఎస్టీ మహిళ), గాంధీనగర్ (జనరల్ మహిళ)గా కేటాయించారు.

ఎంపీటీసీ స్థానాలకు..

దామరచర్ల మండలంలోని 14 ఎంపీటీసీ స్థానాలు ఉండగా బొత్తలపాలెం (బీసీ జనరల్), కల్లెపల్లి (బీసీ జనరల్), కేశవాపురం (బీసీ మహిళ), తాళ్ల వీరప్పగూడెం (బీసీ మహిళ), తెట్టెకుంట (బీసీ జనరల్), దామరచర్ల-1 (ఎస్టీ జనరల్), దామరచర్ల -2 (ఎస్సీ జనరల్), దిలావర్‌పూర్ (ఎస్టీ మహిళ), కొండ్రపోల్ (ఎస్టీ జనరల్), వీర్లపాలెం (ఎస్టీ మహిళ), వాడపల్లి 1 (ఎస్టీ మహిళ), వాడపల్లి-2 (ఎస్టీ జనరల్), కేజేఆర్ కాలనీ (జనరల్ మహిళ), నర్సాపురం (జనరల్)గా ఖరారు చేశారు.

వేములపల్లి : మండలంలోని ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలకు ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేసింది. మండలంలో ఏడు ఎంపీటీసీ స్థానాలకు గాను శెట్టిపాలెం- బీసీ జనరల్, ఆమనగల్లు- బీసీ జనరల్, వేములపల్లి-1 బీసీ మహిళ, మొల్కపట్నం- ఎస్సీ జనరల్, సల్కునూరు- జనరల్ మహిళ, వేములపల్లి-2 జనరల్ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారయ్యాయి. మండలంలో 12 సర్పంచ్‌ల స్థానాలకు గాను ఆమనగల్లు- బీసీ జనరల్, కామేపల్లి- బీసీ మహిళ, రావులపెంట- బీసీ జనరల్, సల్కునూరు- బీసీ మహిళ, తిమ్మారెడ్డిగూడెం- బీసీ జనరల్, మొల్కపట్నం- ఎస్సీ మహిళ, శెట్టిపాలెం- ఎస్సీ మహిళ, వేములపల్లి- ఎస్సీ మహిళ, అన్నపరెడ్డిగూడెం- జనరల్ మహిళ, బుగ్గబావిగూడెం- జనరల్, లక్ష్మీదేవిగూడెం- జనరల్, మంగాపురం- జనరల్ మహిళ స్థానాలకు కేటాయించారు.

అడవిదేవులపల్లి : అడవిదేవులపల్లి మండలంలో 13 గ్రామ పంచాయతీలలో సర్పంచ్ స్థానాలకు సంబంధించిన రిజర్వేషన్ల వివరాలను శనివారం ఎంపీడీఓ మాతంగి రమేష్ ప్రకటించారు. అడవిదేవులపల్లి (బీసీ మహిళ), చాంప్లాతండా (బీసీ జనరల్), చిట్యాల (బీసీ జనరల్), గొన్యతండా(బీసీ జనరల్), జికలకరకుంటతండా (బీసీ మహిళ), బాల్నేపల్లి (ఎస్టీ మహిళ), మొల్కచర్ల (ఎస్టీ జనరల్), ముదిమాణిక్యం (ఎస్టీ జనరల్), నడిగడ్డ (ఎస్టీ జనరల్), కొత్తనందికొండ (ఎస్టీ మహిళ), ఉల్సాయిపాలెం (ఎస్టీ మహిళ), బంగారికుంటతండా (జనరల్), నల్లమిట్టతండా(జనరల్ మహిళ) రిజర్వేషన్లు ఖరారయ్యాయి.

ఎంపీటీసీ రిజర్వేషన్లు..

అడవిదేవులపల్లి జెడ్పీటీసీ, ఎంపీపీ (జనరల్ మహిళ) కాగా ఎంపీటీసీలు అడవిదేవులపల్లి -1 (బీసీ మహిళ), మొల్కచర్ల (బీసీ జనరల్), బాల్నేపల్లి (ఎస్టీ మహిళ), అడవిదేవులపల్లి- 2 (ఎస్టీ జనరల్), ఉల్సాయిపాలెం (జనరల్) రిజర్వేషన్లు ఖరారు అయినట్లు ఎంపీడీఓ మాతంగి రమేష్ తెలిపారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండలంలోని పదకొండు ఎంపీటీసీ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. తిరుమలగిరి(బీసీ-జనరల్), నాయకునితండా(బీసీ-మహిళ), నెల్లికల్లు(బీసీ-జనరల్), రాజవరం(ఎస్టీ-జనరల్), అల్వాల(ఎస్టీ-జనరల్), చింతలపాలెం(ఎస్టీ-మహిళ), కొంపెల్లి(ఎస్టీ-మహిళ), నేతాపురం (ఎస్టీ-జనరల్), రంగుండ్ల(అన్‌రిజర్వ్‌డ్-జనరల్), గరికేనట్‌తండా(అన్‌రిజర్వ్‌డ్-మహిళ), తిమ్మాయిపాలెం (అన్‌రిజర్వ్‌డ్-జనరల్)లకు కేటాయించారు.

సర్పంచ్ రిజర్వేషన్‌లు..

అల్వాల(బీసీ-జనరల్), జువ్విచెట్టుతండా(బీసీ-జనరల్), నెల్లికల్లు(బీసీ-మహిళ), నేతాపురం(బీసీ-జనరల్), శిల్గాపురం(బీసీ-జనరల్), తెట్టెకుంట(బీసీ-మహిళ), తిరుమలగిరి(బీసీ-మహిళ), బోయగూడెం(ఎస్సీ-జనరల్), కొంపెల్లి(ఎస్సీ-మహిళ), ఎల్లాపురం(ఎస్సీ-జనరల్), బట్టువెంకన్నబావితండా(ఎస్టీ-మహిళ), చెంచువానితండా(ఎస్టీ-మహిళ), చింతలపాలెం(ఎస్టీ-జనరల్), ధన్‌సింగ్‌తండా(ఎస్టీ-జనరల్), గోడుమడక(ఎస్టీ-మహిళ), జాల్‌తండా(ఎస్టీ-మహిళ), కిచ్యాతండా(ఎస్టీ-జనరల్), మేగ్యాతండా(ఎస్టీ-జనరల్), నాగార్జునపేట (ఎస్టీ-జనరల్), నాయకునితండా(ఎస్టీ-మహిళ), పెద్దబావితండా(ఎస్టీ-మహిళ), పిల్లిగుండ్లతండా(ఎస్టీ-జనరల్), రాజవరం(ఎస్టీ-జనరల్), రంగుండ్ల(ఎస్టీ-జనరల్), సఫావత్‌తండా(ఎస్టీ-జనరల్), శ్రీరాంపురం(ఎస్టీ-మహిళ), సుంకిశాలతండా(ఎస్టీ-జనరల్), తూటిపేటతండా(ఎస్టీ-మహిళ), ఎల్లాపురంతండా(ఎస్టీ-మహిళ), ఎర్రచెరువుతండా (ఎస్టీ-మహిళ), గరికేనట్‌తండా(అన్‌రిజర్వ్‌డ్-జనరల్), గట్టుమీదితండా(అన్‌రిజర్వ్‌డ్-జనరల్), సీతల్‌తండా(అన్‌రిజర్వ్‌డ్-జనరల్), తిమ్మాయిపాలెం(అన్‌రిజర్వ్‌డ్-మహిళ), తునికినూతల(అన్‌రిజర్వ్‌డ్-జనరల్) కేటాయించారు.

గుర్రంపోడు : గుర్రంపోడు జెడ్పీటీసీ స్థానం బీసీ(జనరల్), ఎంపీపీ స్థానం బీసీ (మహిళ)కు కేటాయించబడ్డాయి. అలాగే ఎంపీటీసీలు.. చామలేడు(ఎస్సీ మహిళ), చేపూరు(ఎస్సీ జనరల్), తానేదార్‌పల్లి(ఎస్సీ జనరల్), జూనూతుల(బీసీ మహిళ), మొసంగి (బీసీ మహిళ), పాల్వాయి(బీసీ జనరల్), తేనపల్లి(బీసీ జనరల్), ఉట్లపల్లి(బీసీ జనరల్), గుర్రంపోడు(జనరల్ మహిళ), కొప్పోలు(జనరల్ మహిళ), కోయగూరవానిబావి(జనరల్), నడికూడ(జనరల్)గా రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. అలాగే సర్పంచ్ స్థానాలకు.. ఆమలూరు(జనరల్, మహిళ), బ్రహ్మణగూడెం(జనరల్, మహిళ), పాశంవారిగూడెం(జనరల్ మహిళ), తెరాటిగూడెం (జనరల్ మహిళ), ఉట్లపల్లి(జనరల్ మహిళ), బుడ్డరెడ్డిగూడెం(జనరల్ మహిళ), చామలేడు(జనరల్), కాచారం(జనరల్), మక్కపల్లి(జనరల్), మైలాపురం(జనరల్), సుల్తాన్‌పురం(జనరల్), వెంకటాపురం(జనరల్), ఎల్లమోనిగూడెం(జనరల్), కట్టవారిగూడెం(బీసీ మహిళ), లక్ష్మీదేవిగూడెం(బీసీ మహిళ), మొసంగి(బీసీ మహిళ), పోచంపల్లి(బీసీ మహిళ), తానేదార్‌పల్లి(బీసీ మహిళ), వట్టికోడు(బీసీ మహిళ), బొల్లారం(బీసీ జనరల్), చామలోనిబావి(బీసీ జనరల్), చింతగూడెం(బీసీ, జనరల్), గుర్రంపోడు (బీసీ మహిళ), కాల్వపల్లి (బీసీ జనరల్), మునీంఖాన్‌గూడెం(బీసీ జనరల్), పిట్టలగూడెం(బీసీ జనరల్), తేనపల్లి(బీసీ జనరల్), పాల్వాయి (బీసీ జనరల్), ఘూశీరాంతండా (ఎస్టీ, జనరల్), తేనపల్లి తండా (ఎస్టీ మహిళ), చేపూరు (ఎస్సీ మహిళ), జూనూతుల (ఎస్సీ మహిళ), కోయగూరవానిబావి(ఎస్సీ మహిళ), జిన్నాయిచింత(ఎస్సీ జనరల్), మక్కపల్లి(ఎస్సీ జనరల్), నడికూడ(ఎస్సీ మహిళ), కొప్పోలు(ఎస్సీ జనరల్), కొత్తలాపురం(ఎస్సీ జనరల్)గా రిజర్వేషన్ల కేటాయింపు జరిగింది.

నిడమనూరు : నిడమనూరు మండలంలోని 29 గ్రామ పంచాయతీల్లో సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. బీసీ సర్పంచ్ స్థానాలు.. గుంటిపల్లి, గుంటకగూడెం(మహిళా), ఇండ్లకోటయ్య గూడెం, నిడమనూరు(మహిళా), పార్వతీపురం(మహిళా), శాఖాపురం, తుమ్మడం(మహిళా), వల్లభాపురం, వేంపాడు, వెనిగండ్ల(మహిళా), వెంగన్నగూడెం(మహిళ)గా రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. ఎస్సీ స్థానాలు.. బొకమంతలపాడు(మహిళా), మారుపాక, ముప్పారం, రాజన్నగూడెం, సూరేపల్లి(మహిళా), ఊట్కూరు(మహిళా)గా రిజర్వేషన్ల కేటాయింపు జరిగింది. రేగులగడ్డ సర్పంచ్‌కు ఎస్టీ ఖరారు అయ్యింది. జనరల్ స్థానాలు.. నారమ్మగూడెం, ముకుందాపురం(మహిళా), బంకాపురం(మహిళా), బంటువారిగూడెం(మహిళా), మార్లగడ్డ క్యాంపు, నందికొండవారిగూడెం, సోమవారిగూడం(మహిళా), వడ్డెరిగూడెం(మహిళా), వెంకటాపురం, ఎర్రగూడెంగా రిజర్వేషన్ల కేటాయింపు జరిగింది.

నిడమనూరు ఎంపీటీసీలు

బీసీ స్థానాలు.. నిడమనూరు-1, నిడమనూరు-2, బంకాపురం, రాజన్నగూడెం(మహిళా), తుమ్మడం (మహిళా), వేంపాడు(మహిళా). అలాగే ఎస్సీ స్థానాలు.. ముప్పారం, ఎర్రబెల్లి, ముకుందాపురం(మహిళా). అలాగే జనరల్ స్థానాలు.. ఊట్కూరు, వల్లాభపురం, మారుపాక(మహిళా), నారమ్మగూడెం(మహిళా).